అంబరాన్నంటిన నూతన సంబురాలు

ఉరకలేసిన నూతనోత్సాహం
- వాడవాడల కేక్ కటింగ్‌లు
- శుభాకాంక్షలు చెప్పుకున్న ప్రజలు
- భక్తులతో ఆలయాలు కిటకిట

నూతన సంవత్సర వేడుకలను చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే కొత్త సంవత్సర సంబరాలు మొదలయ్యాయి. అర్ధరాత్రి తర్వాత యువత కేక్‌లు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. బాణసంచా కాల్చారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కొన్ని చోట్ల ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. యువత నృత్యాలతో కేరింతలు కొట్టారు. కేక్‌లు, ఇతర తినుబండారాల వ్యాపారం జోరుగా సాగింది. ఇక మహిళలు, యువతులు నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ ఇళ్ల ఎదుట రంగవల్లులు తీర్చిదిద్దారు. బుధవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయగా.. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.
-సాక్షి నెట్‌వర్క్


మణుగూరుటౌన్: ఎమ్మెల్యే వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపి సన్మానిస్తున్న సింగరేణి జీఎం, అధికారులు


బూర్గంపాడు: కేక్ కట్ చేస్తున్న దృశ్యం


కరకగూడెం: కేక్ కట్ చేస్తున్న యువత


దమ్మపేట: కేక్ కట్ చేస్తున్న యువతులు


దుమ్ముగూడెం: ప్రార్థన చేస్తున్న పాస్టర్


అశ్వారావుపేటరూరల్: వేడుకల్లో సీపీఐ నాయకులు



చర్ల: మాట్లాడుతున్న పాస్టర్ ప్రవీణ్


భద్రాచలంటౌన్: కేక్ కట్ చేస్తున్న టీఎన్జీవోస్ నేతలు


భద్రాచలంఅర్బన్: ప్రథమశ్రేణి కోర్టు జడ్జి శివనాయక్‌కు కేక్ తినిపిస్తున్న న్యాయవాదులు


మణుగూరురూరల్: కేక్ కట్ చేస్తున్న ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ కోర్టు మెజిస్ట్రేట్ సూరిరెడ్డి


గుండాల: కేక్ కట్ చేస్తున్న పాస్టర్



గుండాల: ఆళ్లపల్లి చర్చిలో మాట్లాడుతున్న ఫాదర్


మణుగూరుటౌన్: ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న భక్తులు


మణుగూరురూరల్: కేక్ కట్ చేస్తున్న వెంకటేశ్వర్లు

క్లుప్తంగా

కూర్మావతారంలో పర్ణశాల రామయ్య



దుమ్ముగూడెం: వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం పర్ణశాల రామయ్యను ఆలయ అర్చకులు కూర్మావతారంలో అలంకరించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతలు మందర పర్వతాన్ని కవ్వంగా వాసుకి అనే పామును తాడుగా చేసుకుని అమృతానికై క్షీర సాగారాన్ని చిలుకుతున్న సమయంలో ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా దేవతలు, రాక్షసుల ప్రార్థనతో శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపుతో పైకెత్తి సాయపడ్డాడు. ఈ అవతారంలో ఉన్న స్వామిని దర్శిస్తే శని గ్రహ సబంధ దోషాలు తొలగుతాయని అర్చకులు వివరించారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ శ్రీరామ భట్టర్ వారిచే అన్నమయ్య హరికథా కాలక్షేపం నిర్వహించారు. సాయంత్రం కోలాటం, వేదమంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ పర్ణశాల పుర వీధుల్లో తిరువీధి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్, ప్రధానార్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేద పండితులు మల్లూరు రవికుమార్ శర్మ, నరసింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము పాల్గొన్నారు.

మండలంలో పొదెం వీరయ్య పర్యటన



కేక్ కట్ చేస్తున్న పొదెం వీరయ్య

చర్ల: రాష్ట్ర అటవీ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య బుధవారం చర్ల మండలంలో పర్యటించారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పలు చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో నల్లపు దుర్గాప్రసాద్, ఆవుల విజయ్‌భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, పుల్లారావు, శేషగిరి, పొగళ్ల రాము, ఎలగొండ రాజేశ్, మేడి రమేశ్, తడికల యేసుబాబు, సురేంద్రబాబు, సత్తిబాబు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

భద్రాచలంటౌన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్, అధ్యాపకదర్శినిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.శైలజ, ఎస్.విజయ్‌కుమార్, సత్యనారాయణ, చిన్నక్క, శ్రీనివాస్, బాలు, అనిల్, రాజ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, అనసూయ, శ్రీనివాస్, ఆశాలత, భాస్య, సైదులు, సీహెచ్ శ్రీను, వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, రమేశ్, నర్మద పాల్గొన్నారు.

షాపుల నిర్వహణకు వేలం

దుమ్ముగూడెం: దుమ్ముగూడెంలో కొలువై ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతరలో దుకాణాల నిర్వహణకు ఈ నెల 5వ తేదీన వేలంపాటలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేశ్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ముత్యాలమ్మ 23వ జాతరలో కొబ్బరికాయలు విక్రయించడానికి, లడ్డూ ప్రసాదం, కొబ్బరిచిప్పలు, తలనీలాలు, ఆలయంలో ఫొటోలు తీయుట, పాదరక్షలు భద్రపరిచడం, ఐస్‌క్రీం విక్రయాలు, అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అమ్మవారి ఫొటోల విక్రయాలకు సంబంధించి వేలంపాటలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ములకలపల్లి: జగన్నాథపురం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ నరేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంట్ కోత విధించనున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పండ్లు పంపిణీ

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని సరోజిని వృద్ధాశ్రమంలో సీపీఎం నేత గడ్డం మహాలక్ష్మి వర్ధంతి సందర్భంగా నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేశ్, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్‌బాబు, నాయకులు జీఎస్.శంకర్‌రావు, తిలక్, డి.సీతాలక్ష్మి, ఎం.నాగరాజు, డి.రాఘవయ్య, అజయ్‌కుమార్, కనకశ్రీ, భూపేంద్ర పాల్గొన్నారు.

ఒంటికాలిపై నిలబడి నిరసన

భద్రాచలంటౌన్: గిరిజన సంక్షేమ శాఖ విద్యాసంస్థల్లో సీఆర్టీలుగా విధులు నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లాలోని ఉపాధ్యాయులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారించాలని కోరుతూ భద్రాచలం ఐటీడీఏ ఎదుట నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె గురువారంతో 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవికుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సక్రం, వీరన్న, రాజేశ్, వెంకటేశ్వర్లు, భాస్కర్, కోటయ్య, సురేశ్, సక్రు, సరస్వతి, రూపా, నిర్మల, కలమ జ్యోతి, వెంకట్, పాంచాలి, రూప్లా, నిర్మల, సునీత, వెంకటరమణ, బుచ్చయ్య, నరసింహారావు, నాగేశ్వరరావు, రమేశ్, జోహార్, బాబుసింగ్, నరేశ్, జ్యోతి, సుజాత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న సీఆర్టీలు

సంక్షేమ బోర్డు నుంచే పథకాలు అందించాలి


మాట్లాడుతున్న బత్తుల వెంకటేశ్వర్లు

బూర్గంపాడు: సంక్షేమ బోర్డు నుంచే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం సారపాకలోని పార్టీ కార్యాలయంలో సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసేందుకు సంక్షేమ పథకాల అమలును ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే యోచనలో ఉందన్నారు. అందుకోసం టెండర్ల ప్రక్రియ ప్రారంభించిందని, ప్రభుత్వ చర్యలను భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో బొల్ల ధర్మ, నాగేందర్, వెంకన్న, భరత్, చిట్టిబాబు, కన్నయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందికి అవగాహన సదస్సు

భద్రాచలంఅర్బన్: ఆర్టీసీ కార్మికులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఎంవీఐ వెంకటపుల్లయ్య, ట్రాఫిక్ ఎస్ఐ మధుప్రసాద్ సూచించారు. రహదారి భద్రతపై భద్రాచలం ఆర్టీసీ కార్మికులకు బుధవారం వారు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆర్టీసీ డ్రైవర్ చేతిలో 50 మందికి పైగా ప్రయాణికుల ప్రాణాలు ఉంటాయని, ఎంతో నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తేనే గుర్తింపు లభిస్తుందని, మద్యం సేవించి విధులకు రావొద్దని చెప్పారు. బస్సును నడిపే సమయంలో సిగ్నళ్లను ఉపయోగించాలని, బ్రేకులు, టైర్లు, లైట్లతో పాటు ఇతర ముఖ్యమైన భాగాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో డిపో అధికారులు వెంకన్న, ఆర్టీసీ డ్రైవర్లు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంవీఐ వెంకటపుల్లయ్య

మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు


ములకలపల్లి: మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, అధికారులు


అశ్వాపురం: మంత్రి పొంగులేటికి పుష్పగుచ్ఛం ఇస్తున్న బ్రహ్మయ్య, ఎమ్మెల్యే కనకయ్య తదితరులు

దమ్మపేట: ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని పలువురు కాంగ్రెస్ నాయకులు, అధికారులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మండలంలోని గండుగులపల్లి నివాసంలో మంత్రి తుమ్మలను పలువురు నాయకులు, అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, కాసాని నాగప్రసాద్, సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, దొడ్డా ప్రసాద్, మన్నెం అప్పారావు పాల్గొన్నారు.

ములకలపల్లి: వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును ములకలపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గుండుగులపల్లిలోని వ్యవసాయక్షేత్రంలో మంత్రి తుమ్మలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సమస్యలను విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్ నాయకులు పర్వతనేని అమర్‌నాథ్, పువ్వాల మంగపతి, కరుటూరి కృష్ణ, బాల అప్పారావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుంపుల రవితేజ తదితరులు ఉన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన బ్రహ్మయ్య

అశ్వాపురం: హైదారాబాద్‌లోని తన నివాసంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుతో కలిసి డీసీసీబీ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు తుళ్లూరి బ్రహ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రిని సన్మానించారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

పినపాక: బీఆర్ఎస్ మండల నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేలా అనువైన కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. ఎన్నికల హామీలను మరిచి కమీషన్ల కోసం ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. అనంతరం నూతన సంవత్సరం పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. మండల ప్రజలకు రేగా కాంతారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పగడాల సతీశ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రవిశేఖర్‌వర్మ, ఆత్మ చైర్మన్ భద్రయ్య, భవానీశంకర్, వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ములకలపల్లి: మండలంలోని కమలాపురానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నాగళ్ల వెంకటేశ్వరరావు కుటుంబాన్ని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ (టీఎస్ఐడీసీ) చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వేర్వేరుగా పరామర్శించారు. బుధవారం నిర్వహించిన వెంకటేశ్వరరావు తండ్రి పిచ్చయ్య సంస్మరణ సభ నిర్వహించగా ఇరువురూ పాల్గొన్నారు. పిచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాండ్ర ప్రభాకర్‌రావు, బత్తుల అంజి, అనుమల సత్యనారాయణ, గాడి తిరుపతిరెడ్డి, గుంపుల రవితేజ, పర్వతనేని అమర్‌నాథ్, పువ్వాల మంగపతి, బాల అప్పారావు, కరుటూరి కృష్ణ, బండి కొమరయ్య, పుష్పాల చందర్‌రావు పాల్గొన్నారు.

అసెంబ్లీలోనైనా..ఆస్పత్రిలోనైనా సేవ చేయడమే..

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు 54 ఏళ్ల మహిళకు ఆపరేషన్ చేసి కడుపులో ఉన్న కణితిని తొలగించారు. వీఆర్ పురం మండలానికి చెందిన కామమ్మ తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ బుధవారం స్థానిక చర్ల రోడ్డులోని నిఖిత ఆస్పత్రిలో చేరింది. కడుపులో కణితి ఉన్నట్లుగా గుర్తించి వెంటనే తొలగించాలని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు ఆస్పత్రికి వచ్చి.. వైద్యులతో కలిసి ఆపరేషన్ చేసి, 5 కేజీల కణితిని తొలగించారు.


కణితి తొలగిస్తున్న డాక్టర్ తెల్లం వెంకట్రావు

అధ్వానం.. ఆ రహదారి

తూరుబాక నుంచి దుమ్ముగూడెం క్రాస్ వరకు గుంతలమయం
- ముక్కోటికి రానున్న వేలాది మంది
- అధికారులు పట్టించుకునేనా..?


నర్సాపురం వద్ద గుంతలమయంగా మారిన రహదారి

దుమ్ముగూడెం: అది భద్రాచలం – చర్ల ప్రధాన రహదారి. మండలంలోని తూరుబాక నుంచి లక్ష్మీనగరం గ్రామం వరకు ప్రధాన రహదారిపై తారు లేచిపోయి గుంతలమయంగా మారింది. ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయినప్పటికీ పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భద్రాచలం – చర్ల ప్రధాన రహదారి మీదుగా నిత్యం వేల వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ములుగు జిల్లా వాజేడు మండలం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు సైతం ఇదే రహదారిపై ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల దేవాలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజలు వచ్చి దర్శనం చేసుకుంటుంటారు. అలాంటి రహదారి దెబ్బతిని ఉంటే ఎవరూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

ముక్కోటికైనా పనులు చేపట్టేనా..?

త్వరలో జరిగే శ్రీసీతారామచంద్రస్వామి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం నాటికైనా రహదారి మరమ్మతులు చేస్తారా లేదా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. పర్ణశాలలో జరిగే తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ఎదురెదురుగా వాహనాలు వచ్చి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అధికార యంత్రాంగం ముందస్తు చర్యల్లో భాగంగా రహదారి మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉంది. తూరుబాక దగ్గర ప్రధాన రహదారిపై కల్వర్టు సైతం కూలిపోవడంతో తాత్కాలికంగా డైవర్షన్ ఏర్పాటు చేశారు. కానీ, కల్వర్టు నిర్మాణ పనులు నేటి వరకు చేపట్టలేదు. దీంతో వాహనాలు ప్రధాన రహదారితో పాటు డైవర్షన్ రోడ్డులో వెళ్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి మరమ్మతులతో పాటు కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంది.

ఎమ్మెల్యే పట్టించుకోరా..

భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సొంత మండలంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలతో పాటు, నర్సాపురం గ్రామంలో చిన్న అరుణాచలం, దుమ్ముగూడెంలో శ్రీ ముత్యాలమ్మ ఆలయానికి ప్రజలు వాహనాల్లో తరలివస్తుంటారు. గుంతలు ఏర్పడటంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోననే భయం ప్రయాణికులను వెంటాడుతోంది. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని ముక్కోటి నాటికి రహదారి మరమ్మతు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

భయంగా ఉంది..



తూరుబాక నుంచి లక్ష్మీనగరం వరకు ప్రధాన రహదారిపై ఉన్న గుంతలవల్ల ఈ రహదారిపై ప్రయాణిద్దామంటేనే ప్రజలు భయపడుతున్నారు. గుంతలు ఉన్న దగ్గర ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో ఏమైనా పొరబాటు జరిగితే ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. అధికారులు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి.
-బొల్లి సత్యనారయణ, తూరుబాక మాజీ ఉపసర్పంచ్